## పండుగ చేసుకోవడంపై ఆంక్షలా - బిజెపి నిరసన

**ఒంగోలు టౌన్, ఆగష్టు 29,ప్రభాతవార్త**





వినాయకచవితి పండుగ జరుపుకోవడంపై ప్రభుత్వ ఆంక్షలను నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నిబంధనల పేరిట హిందువుల మనోభావాలను కించపర చడం తగదని, ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించకుంటే ఫలితం అనుభవించక తప్పదన్నారు.

## కొండదారి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - గొర్రెల పెంపకందారుల సంఘం డిమాండ్

**ఒంగోలు టౌన్, ఆగష్టు 29,ప్రభాతవార్త**




కురిచేడు పంచాయతీ గొల్లపాలెం గ్రామంలో కొండదారి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎపి గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి మీడయాతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద రోడ్డు నిర్మాణం జరిగినా పెత్తందారులు రోడ్డు ఆక్రమించి దున్నివేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

## మూడవ ఆర్థిక సంఘం నివేదిక అమలు చేయాల్సిందే

### - పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్

**ఒంగోలు టౌన్, ఆగష్టు 29,ప్రభాతవార్త**




మూడవ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం గ్రామ పంచాయతీలకు పెరిగిన నిధులు విడుదల చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా సర్పంచ్‌ల సదస్సులో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చామని చెప్పుకోవడం తప్ప గ్రామాలను అభివృద్ధి చేస్తున్నది లేదని,సర్పంచ్‌లకు ఇచ్చే గౌరవ వేతనం వాలంటీర్ల జీతాల కంటే తక్కువగా ఉందని, సర్పంచ్‌ల అభిప్రాయం తీసుకోకుండా ఇష్టారాజ్యం చెలాయిస్తున్నారని, సర్పంచ్‌ల అధికారాలను తగ్గించే చర్యలను తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. మూడవ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం నిధుల విడుదల, నాల్గవ ఆర్థిక సంఘం ఏర్పాటు జరగకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించడం ఖాయమన్నారు.

## దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాల్సిందే

**ఒంగోలు టౌన్, ఆగష్టు 29,ప్రభాతవార్త**

దొనకొండ మండలం లక్ష్మీపురంలో మిరపతోటలో గొర్రెలు మేపాడని వెంకటేశ్వర్లు యాదవ్ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని ఎపి గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి,యాదవ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక జిజిహెచ్‌లో బాధితులను పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అకారణంగా యాదవ కుటుంబంపై దాడి చేశారని, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి విచారణ జరిపించి దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉమెన్స్ కాలేజిలో జాతీయ వెబినార్

**ఒంగోలు టౌన్, ఆగష్టు 29,ప్రభాతవార్త**




స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర,భౌతికశాస్త్ర శాఖల ఆధ్వర్యంలో స్థిరమైన శక్తి కొరకు వినూత్న పదార్థాలు అంశంపై జాతీయ వెబినార్ నిర్వహించారు. ఎల్ఇడి మెటీరియల్స్-స్మార్ట్ సిటీస్ అంశంపై బరోడా ఎంఎస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కెవిఆర్ మూర్తి,ఫోటోవోల్టాయిక్ మెటిరియల్ ఫర్ సోలార్ సెల్స్ అంశంపై ఐఐసిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ గిరిబాబు ప్రసంగించారు.

**గెస్ట్ లెక్చర్...**

వాణిజ్యశాస్త్ర విభాగం నిర్వహించిన గెస్ట్ లెక్చర్‌లో జిగ్ ఎకానమి అంశంపై ఒంగోలు ఐఐఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మీరావలి ప్రసంగించారు.

## స్పందన అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**



స్పందన అర్జీల పరిష్కారంలో జాప్యం తగదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. నిర్థిష్ట గడువులోగా వాటిని పరిష్కరించిన విధానాన్ని(ఏటీఆర్) తనకు నివేదిం చాలన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి ఆయన ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వీటిపై సంబంధితశాఖల ఉన్నతాధికారులతో అప్పటికప్పుడే మాట్లాడి పరిష్కారంపై వారికి దిశా నిర్ధేశం చేశారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. పిటిషన్‌లు రీఓపెన్ కాకుండా చూసుకోవాలని చెప్పారు.సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కారమైతే జిల్లా కేంద్రంపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ దృష్ట్యా క్షేత్రస్థాయి సిబ్బంది అర్జీలను పరిష్కరిస్తున్న తీరును ఆయా శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నందున వాటిని సహేతుకంగా పరిష్కరించాలని చెప్పారు. దీనికి ముందుగా డయల్ యువర్ కార్యక్రమాన్ని కలెక్టర్ చేపట్టారు.ఫోన్‌లో వచ్చిన పిర్యాదులను కలెక్టర్ స్వీకరిం చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా తహశీల్దార్లకు వీడియో కాన్ఫరెన్స్‌లో అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. డయల్ యువర్ కలెక్టర్, స్పందన కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డీఆర్వో సరళా వందనం,అధికారులు పాల్గొన్నారు.

## బాదం సురేష్‌కు ఘన సన్మానం

**కనిగిరి, ఆగష్టు 29, ప్రభాతవార్త**



రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిచే రాష్ట్రస్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేటగిరిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికై మెమోంటో, ప్రశంసాపత్రాన్ని పొందిన సందర్భంగా శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాదం సురేష్‌కి ఘన సన్మానం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి సత్రం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి,రమేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సన్మానం చేసి నందుకు సన్మాన గ్రహీత సురేష్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## సాగు భూములపై హక్కు కల్పించాలి:ఉప్పురైతుల వినతి

**ఒంగోలు టౌన్, ఆగష్టు 29,ప్రభాతవార్త**



దేవరంపాడు సర్వే నెం.522/ఎలో సాగు చేసుకుంటున్న భూములపై హక్కు కల్పించాలని కోరుతూ ఉప్పు రైతులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న తమ పూర్వీకులకు స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వం సాగు భూమి మంజూరు చేసిందని, బకింగ్‌హామ్ కెనాల్ ద్వారా ఉప్పు రవాణా జరిగిందని, సాగు చేసుకుంటున్న భూములకు హక్కుదారులను చేస్తే కుటుంబాలకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు.

## వ్యవహారిక తెలుగు భాషా వెలుగు ప్రతీక గిడుగు వెంకట రామమూర్తి





### - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**

వ్యవహారిక తెలుగు భాషా వెలుగు ప్రతీక గిడుగు వెంకట రామమూర్తి అని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. సోమవారం ఆయన జయంతి సందర్భంగా ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వి.లక్ష్మణ్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి రామమూర్తి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాకవులు మెచ్చిన భాష తెలుగు భాష అని అన్నారు. వ్యక్తిత్వ వికాసానికి మాతృభాష కీలకమని అన్నారు. ఈ దిశగా తెలుగు వ్యవహారిక భాషోద్యమ కర్తగా, హేతువాదిగా, ఉపాధ్యాయునిగా, పరిశోదనాకర్తగా రామమూర్తి చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. గ్రాంధిక భాషలో కఠినంగా ఉన్న తెలుగు వచనాన్ని వ్యవహారిక భాషలోకి తీసుకువచ్చిన భాషలోని అందాన్ని, వెసులుబాటును ఈ లోకానికి అందజేసిన మహనీయులు గిడుగు రామమూర్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ గొప్పదనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వచ్చే ఉగాది ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించి తెలుగు మహాసభలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ఒక జాతి మనుగడకు భాష కీలకమని అన్నారు. తెలుగును అందరికి వ్యవహారిక భాషగా మార్చేలా ఉద్యమించిన రామమూర్తి గొప్ప సంస్కర్త అని కొనియాడారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మన సంస్కృతికి తెలుగు భాష ప్రతీకగా ఉందని అన్నారు. ఇతర భాషల పట్ల అవగాహన పెంచుకుంటున్న మాతృభాషను విస్మరించరాదని సూచించారు. తెలుగు సాహిత్య రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న 40 మంది సాహితివేత్తలు, పండితులు, కవులను ఈ సందర్భంగా కలెక్టర్, వెంకాయమ్మ, లక్ష్మణ్‌రెడ్డి సన్మానించారు. ఇదే రోజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ పుట్టిన రోజు కూడా కావడంతో ఈ కార్యక్రమంలో ఆయనతో కేక్ కట్ చేయించి సాహితి వేత్తలు ఆశీర్వదించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఈఓ విజయభాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళ హత్య ...

### నగలు అపహరణ

**చీరాల, ఆగష్టు 29, ప్రభాతవార్త**



ఇంటిలో మహిళ ఒంటరిగా ఉన్న సమయం అదనుగా చూసుకొని గుర్తు తెలియని దుండగుడు ఇంటిలోకి ప్రవేశించి మహిళను గొంతుపిసికి ఆపై ముఖంను నేలకేసి బాది హత్యగావించి మహిళ ఒంటిపై ఉన్న నగలుతో పారిపోయిన సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది. సోమవారం సాయంత్రం హత్య గావింపబడిన మహిళ విజయలక్ష్మి(50) భర్త టిఫిన్ తెచ్చేందుకు బయటకు వెళ్ళి వచ్చే లోపు హత్య చేసిన దుండగుడు వంటిపై నగలు అపహరించుకుని పారిపోతున్న సమయంలో తిరిగి వచ్చిన భర్త ఓ అపరచిత వ్యక్తి పారిపోతున్నట్లుగా చెబుతున్నాడు.ఎంతో రద్దీగా ఉండే సమయంలో ఇటువంటి హత్య తోపాటుగా చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే చీరాల భావనారుషి పేటలో మృతురాలు విజయలక్ష్మి, (50) భర్త మదనగోపాల మూర్తిలు నివాసం ఉంటున్నారు. సోమవారం సాయంత్రం 6.30 సమయంలో మృతురాలి భర్త టిఫిన్‌కోరకై బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చే లోపే సదరు మహిళ హత్యకు గురి కావడం జరిగిందిన తెలిపారు. చీరాల డియస్పీ పి. శ్రీకాంత్ మాట్లాడుతూ మృతురాలి భర్త మదనగోపాల మూర్తి, అందించిన వివరాలు, సేకరించిన ఆధారాలు, సంఘన జరిగిన తీరును బట్టి పోలీసు దరా ్యప్తు చేస్తున్నామనీ, కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయనీ,సి.సి ఫుటేజీలను కూడా పరిశీలిస్తున్నామనీ త్వరలోనే హంతకుడిని పట్టుకుంటామని తెలిపారు. ఘటనా స్థలాన్ని డియస్పీ పి. శ్రీకాంత్, చీరాల వన్ టౌన్ సి.ఐ మల్లిఖార్జునరావు, యస్సైలు పరిశీలించారు. అనంతరం క్లూస్‌టీంకు సమాచారం అందించినట్లుగా పోలీసులు తెలిపారు.

## నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

### - బాచిన కృష్ణ చైతన్య
### - కొప్పరంలో రెండవరోజు గడపగడపకు ప్రభుత్వ కారక్రమం

**అద్దంకి రూరల్ ఆగష్టు 29 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు తన పాదయాత్రలో చెప్పిన నవరత్నాల పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామంలో సోమవారం గడడప గడపకు కార్యక్రమాన్ని రెండవ రోజు గ్రామస్తుల ఆప్యాతలతో ఆరంభించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన చైతన్యకు ఘనంగా స్వాగతం పలికారు.నాడు జగనన్న నేను విన్నాను నేను ఉన్నాను అనే నినాదంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కగా నేడు నేను మీకున్నాను అంటూ కృష్ణచైతన్య స్థానిక నాయకులు అధికారులతో కలసి ముస్లిం కాలనీ నుండి కార్యక్రమం ప్రారంభించి ఇంటింటికి వెళ్ళి ఆయా కుటుంభంలో ఒకరిలా వారి పెద్దరికాన్ని గౌరవిస్తూ యోగక్షేమాలు



అడిగి తెలుకున్నారు.ఆయా కుటుంబాలకు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి చేకూరిన లబ్దిని వివరించారు. నియోజకవర్గ నేత తమ ఇంటికి వచ్చి తమ యేగక్షేమాలగురించి విచారించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కొప్పరం ప్రజలు సతోషంగా చైతన్యకు తెలిపారు. పర్యటనలో చైతన్య గత రెండున్నర ఏళ్లుగా ప్రభుత్వం అమలు పరచిన పథకాలలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. సబీ హచ్చాహై జీ తుమ్ ఎమ్మెల్యే చైర్ మే బైటానా ఒకఈ హమారా టార్గెట్ అంటూ ముస్లిం మహిళలు ఉర్దూలో మాట్లాడి చైతన్యను దీవించారు. ప్రతి కుటుంభంలోనూ కుటుంభ పెద్దలను పిల్లలను పలకరిస్తూ స్థానిక పరిస్థితులు వాలంటీర్ల పనితీరు, జగనన్న మానసపుత్రిక సచివాలయ వ్యవస్థవల్ల వనగూరుతున్న ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరిని ఆప్యాయతగా పలుకరిస్తూ కృష్ణచైతన్య కలసి గత రెండున్నర ఏళ్లలో ఆయా కుటుంభాలకు చేకూరిన ప్రభుత్వ లబ్దిని వివరించి మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల పనితీరును కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాచినకృష్ణచైతన్యతో పాటు మండల నాయకులు అటాల పెద్ద వెంకటరెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి, జడ్పీటీస అడవిశ్రీనివాసరావు, ఇప్పల అప్పిరెడ్డి, నాగిరెడ్డి, ముసలారెడ్డి, బండి కోటిరెడ్డి, స్జజల పిచ్చిరెడ్డి, పిల్లి రామిరెడ్డి, తేలప్రోలు వెంకట్రావు, మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబొయిన గురు బ్రహ్మం, సర్పంచ్ అంగటి కోటేశ్వరమ్మ, పేరం కోటేశ్వరరావు, మాబుసుభాని, గుంజి లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ సుభాని (బోడా), తమ్మిశెట్టి సుబ్బయ్య, వెల్లలచెరువు వ్యవసాయసహకారా పరపతి సఘం అధ్యక్షులు చింతా శ్రీధర్,అడవిపాలెం సుబ్బారెడ్డి, ఓసామా, పరిటాలవారిపాలెం సర్పంచ్ కొండలు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

### వచ్చేనెల 8,9వ తేదీల్లో నులిపురుగుల

## నివారణ మందులు పంపిణీ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**



వచ్చే నెల 8,9వ తేదీల్లో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. సంబంధిత టాస్క్‌ఫోర్స్‌లోని సిబ్బందికి సోమవారం స్పందన హాల్‌లో ఈ విషయంపై ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు, కాలేజీలలో ఆల్‌బెండాజోల్ టాబ్లెట్లను పిల్లలకు, విద్యార్థులకు సమర్థంగా పంపిణీ చేసేలా టాస్క్‌ఫోర్స్‌లోని విభాగాలు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. వైద్య సిబ్బంది, మున్సిపల్ ఆరోగ్య అధికారులు, విద్యా సంస్థల అధికారులు, ఐసీడీఎస్ సిబ్బందితో కూడిన టాస్క్‌ఫోర్స్ సమన్వయంగా పనిచేసి, 1-19 ఏళ్ల వయస్సు ఉన్న 5.85 లక్షల మందికి ఈ టాబ్లెట్లు అందేలా చూడాలని కలెక్టర్ దిశా నిర్ధేశం చేశారు. చేతులను శుభ్రంగా కడుక్కోవడం, ఆరోగ్యకర ఆహారపు అలవాట్లపై చిన్నప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.



### క్వీస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా మురిసిన

## స్మార్ట్ ఇండియా హేక్‌థాన్-2022 గ్రాండ్ ఫినాలే కార్యక్రమం









### - పాల్గొన్న కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

**ఒంగోలు, ప్రభాతవార్త**

క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన స్మార్ట్ ఇండియా హేక్‌దాన్-2022 గ్రాండ్ ఫినాలే కార్యక్రమము ముగింపు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్, ఏపిఎస్‌హెచ్ఇ చైర్మన్ ప్రొఫిసర్ కె హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రముల నుండి పాల్గొన్న విద్యార్థుల యొక్క పరిశోధన ధృతములను వాటికి తగుణంగా రూపొందించిన ప్రాజెక్టులను విశీదకరించి వాటి యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. కలెక్టర్ దినేష్ కుమార్ ఈకార్యక్రమములో పాల్గొన్న విద్యార్థుల యొక్క ఆలోచనలకు మనజాతీ, గౌరవమును పెంచేవిధంగా మరియు మన దేశ ప్రగతిని ప్రపంచంలో పెంచే విధంగా ఉన్నవని కొనియాడారు. హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు మన దేశంలోనే అతి పెద్ద నగరములు, గ్రామ పరిధిలోని ప్రజలకు కావా లసిన నేచురల్ రిసోర్సస్ యొక్క కొరతను మనం అధిగమించే విధంగా ఉన్నాయని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ సూర్యకళ్యాణ చక్రవర్తి, నోడల్ సెహనుల్ హెడ్ నర్సింహాలు, వైవి హనుమంతరావు, హిమబింధు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కారు ఢీకొని వ్యక్తి మరణం

**కనిగిరి రూరల్, ప్రభాతవార్త**



కారు ఢీ కొని వ్యక్తి మరణించిన ఘటన కనిగిరి మండలంలింగా రెడ్డిపల్లి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వెలిగండ్ల మండలం చోడవరం నివాసి అయిన వెంకటరెడ్డి కనిగిరి నుండి అడ్డరోడ్డుకు బైక్‌పై వెళ్తుండగా లింగారెడ్డిపల్లి వద్ద ఎదురుగా అతి వేగంగా వస్తున్న కారు బైక్ నడుపుతున్న వెంకటరెడ్డిని ఢీకొనగా అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలానికి వెంటనే కనిగిరిసర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాపారావు, ఎస్సై ప్రసాద్ వెళ్ళడం జరిగింది. మృతుని పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగింది.

## సీనియర్ జర్నలిస్టు సెల్‌ఫోన్‌ను అప్పగించిన పోలీసులు



**పెద్దదోర్నాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను చేదించడంలో పోలీసులు సఫలీకృతులవుతున్నారు. సాంకేతిక నిపుణతను ఉపయోగించుకుని అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలుగుతున్నారు పోలీసులు. ఓ సీనియర్ జర్నలిస్టు పెద్దదోర్నాల నటరాజ్ సెంటర్లో ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ఎక్కడ ఉన్నదో ఎవరి వద్ద ఉన్నదో కొనుగొని దానిని పోగొట్టుకున్న సీనియర్ జర్నలిస్టుకు అందజేశారు. సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించిన సాధించిన తీరును పోలీసు శాఖను అభినందించాల్సిన విషయమే. పెద్దదోర్నాల మండల సీనియర్ జర్నలిస్టు డీపీ యేసయ్య తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నారు. వెంటనే ఆ ఫోన్ స్విఛ్చాప్ ఆగిపోయింది. దీంతో ఆ ఫోన్ ఎవరికో దొరకటమో, లేదా ఎవరైనా తీసుకొని ఉండవచ్చని భావించారు. దీంతో జర్నలిస్టు డీపీ యేసయ్య పెద్దదోర్నాల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పెద్దదోర్నాల పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ గురుబాబు సాంకేతిక సహాయంతో మొబైల్ ఫోన్ ఎక్కడుందో, ఎవర వద్ద ఉందో కనిపెట్టి సెల్‌ఫోన్‌ను రికవరి చేశారు. సోమవారం పెద్దదోర్నాల పోలీసు స్టేషన్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న సీనియర్ వార్త జర్నలిస్టు డీపీ యేసయ్యకు స్టేషన్ రైటర్ సురేష్, సాంకేతిక నిపుణులు కానిస్టేబుల్ గురుబాబు చేతుల మీదుగా అప్పగించారు. పోగొట్టుకున్న విలువైన మొబైల్‌ను అప్పగించిన పోలీసుశాఖకు సీనియర్ జర్నలిస్టు యేసయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో ప్రమాదం - కొండకు ఢీకొన్న కారు






**పెద్దదోర్నాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండల పరిధి శ్రీశైలం ఘాట్ రోడ్డులో వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి కొండను ఢీకొనడంతో ఐదుగురికి గాయాలైన సంఘటన చట్టుతాండకు 4 కిలోమీటర్ల దూరంలో సోమవారం జరిగింది. ఈ సంఘటనలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నాంపల్లికు చెందిన రామలింగం, మహేష్‌లకు కాళ్ల చేతులు విరిగాయి. వర్ధన్, నితిన్, వినయ్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. వీరు పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన చికిత్సల కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. హైదరాబాద్ నుండి బయలుదేరిన ఐదుగురు యువకులు శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకుని తిరిగి మహానంది వైపు వస్తుండగా మార్గమధ్యంలోని చట్టుతాండ సమీపంలో కారు వేగం అదుపుతప్పి కొండకు ఢీకొంది. దీంతో ఈ ప్రమాదం జరిగింది. పెద్దదోర్నాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల సమరానికి సై అంటున్న ప్రజలు





**కొండపి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడి టీడీపీని గద్దెక్కించేందుకు ఎన్నికల సమరానికి ప్రజలు సై అంటున్నారని టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య అన్నారు. సోమవారం సాయంత్రం కొండపి మండలంలోని అనకర్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దామచర్ల సత్య, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిలు పాల్గొన్నారు. వీరు నిర్వహించిన ర్యాలీకి గ్రామస్తుల నుండి అపూర్వ స్పందన లభించింది. చీకటిని సైతం లెక్కచేయక మహిళలు, పురుషులు, గ్రామస్తులు భారీ స్థాయిలో హాజరై నాయకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సత్య మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని కక్షసాధింపు చర్యలు పెరిగాయని, అభివృద్ధి మచ్చుకైన కనపడటం లేదని అన్నారు. ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా మరచి టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టించడం కక్ష సాధింపు చర్యలు విరివిగా జరుగుతున్నాయని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మరో రెండు సంవత్సరాల్లో ఎన్నికలు రానున్నాయని, ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి ఒక్కరూ టీడీపీ సైనికుల వలే పనిచేసి వైసీపీ పాలనకు తగిన బుద్దిచెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు రావిపాటి సీతమ్మ, మండల నాయకులు బొడ్డపాటి యలమందనాయుడు, గొర్రెపాటి రామయ్య చౌదరి, కొర్రపాటి వీరభోగ వసంతరాయుడు, అప్పారావు, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కాయేషా, చింతల వెంకటరావు, నేతి రవికుమార్, వేముల శ్రీనివాసరావు, భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

### - కేసు నమోదు చేసిన పోలీసులు



**లింగసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు పట్టుకుని కేసు నమోదు చేశారు. మండలంలోని చీమలపెంట గ్రామం వద్ద సోమవారం అందిన సమాచారం మేరకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 3 ట్రాక్టర్లను, డ్రైవర్లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పెద్దారవీడు జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ ఎన్నిక



**పెద్దారవీడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో పాఠశాల చైర్మన్‌ను అల్లు గోవిందారెడ్డిని ఎన్నుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు రామ చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల వైస్ చైర్మన్ వాయిరి నాగలక్ష్మీని ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న వారిని ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లు వెంకటేశ్వరరెడ్డి(డీలర్), కాసు వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి గొట్టం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్ధన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎరిక్షన్‌బాబు



**పెద్దారవీడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో నూతనంగా ప్రార్ధన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సోమవారం యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన యసయ్య కృప ప్రార్ధన మందిరాన్ని ప్రారంభించారు. ఈ నేపధ్యంలో ఈ మందిరాన్ని పాస్టర్ శ్యామ్ ఆర్థిక సహాయంతో త్వరితగతిన పూర్తి చేసినట్లు స్థానిక పాస్టర్ హానోకు తెలిపారు. ఈ ప్రార్ధన మందిర ప్రారంభోత్సవానికి పలు పాస్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుమ్మా గంగరాజు, మాజీ సర్పంచ్ లింగాల అబ్రహం, టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ తోకల యల్లయ్య యాదవ్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**లింగసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని మాలకొండరాయునిపాలెం సచివాలయాల్ని సోమవారం ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యల పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామ వాలంటీర్లు వారంలో మూడు రోజులు విధిగా సచివాలయానికి హాజరు కావాలన్నారు.

## తాటిపర్తి ఇంట యువకుల కోలాహలం




**సింగరాయకొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త**
కొండపి వైసీపీ సీనియర్ నాయకులు తాటిపర్తి చంద్రశేఖర్ ఇంటి వద్ద కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాల యువకులు తాటిపర్తి చంద్రశేఖర్‌ని కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రధానంగా కొండపి, సింగరాయకొండ, మర్రిపూడి, జరుగుమల్లి ప్రాంతాల్లోని యువత చంద్రశేఖర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడుస్తామని అందరికి ఆదర్శప్రాయంగా చంద్రశేఖర్ సేవలు ఉన్నాయని తెలుపుతున్నారు. సోమవారం సింగరాయకొండలోని తాటిపర్తి చంద్రశేఖర్ స్వగృహం వద్ద ఒక్కసారిగా అన్ని గ్రామాల నుండి యువకులు రావడంతో సందడి నెలకొంది. పూలమాలతో చంద్రశేఖర్‌ని సత్కరించి మర్యాదపూర్వకంగా అభిమానాన్ని చాటుకున్నారు. కొండపి మార్కెట్ యార్డు చైర్మన్ రావూరి ప్రభావతి కలసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా కొంత మంది నేతలు సేవలు చేస్తారని, రాజకీయాలకు అతీతంగా అందరికి సేవ చేసే గుణం కొంతమందికి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గం ప్రజలందరికి తాటిపర్తి చంద్రశేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీఎస్‌ఎం డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**ఉలవపాడు రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ఉలవపాడులోని జీవీఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు భాసా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణాలను తెలిపి గిడుగు రామమూర్తి పంతులు బాల్యం, విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితం గురించి వివరించారు. తెలుగు అధ్యాపకులు వై.సుధాకర్‌బాబు మాట్లాడుతూ వ్యవహారిక భాషా ఉద్యమం గురించి వివరించారు. మాట్లాడే భాషకు, వ్రాషే భాషకు మధ్య గల అంతరాలను తొలగించడానికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన పోరాటాన్ని వారు చేసిన భాషా సేవ గురించి వివరించారు. వారి స్పూర్తితో మనమంతా తెలుగు భాషాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పథకాలు ఆస్వాదించండి - జగనన్నను ఆశీర్వదించండి - ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



**వలేటివారిపాలెం ఆగస్టు 27, ప్రభాతవార్త**
మండలంలోని శాఖవరం గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసి ంది.ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పేరుప్రతిష్టలను మారుమూల గ్రామాల్లో సైతం ఇనుమడింప చేస్తూ స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఈ కార్యక్రమాని న్ని నిర్వహించారు. ఎస్సీ కాలనీ, ఆదిఆంధ్ర కాలనీ, వడ్డెరకాలనీల్లో సచివాలయ సిబ్బందిని వెంటపెట్టుకొని ఇల్లుఇల్లూ తిరిగారు. పేరుపేరునా పలకరిస్తూ సందులు గొందుల్లో నడిచారు. విధి నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావంతో ఆయన వ్యవహరించారు. అధికారులు ద్వారా ప్రజాసమస్యలకు నిర్ణీతసమయంలో పరిష్కరించాలని ప్రజల సమక్షంలో ట్రైప్రేమ్ చేశారు. వాస్తవానికి అందిన ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, కావల్సినవి ఏమిటని అడుగుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరుతాను మీవద్దకు వచ్చానంటూ, ముఖ్యమంత్రికి తెలియచేయాల్సిన విషయాలు తెలపమంటూ ఈ కార్యక్రమం సాగింది. అయితే సచివాలయం పరిధిలో చేయాల్సిన పనులు వాలంటీర్లుగానీ, సచివాలయ వీఆర్వోగానీ, వెల్ఫేర్ అసిస్టెంటు గానీ సకాలంలో చేయకపోవడంతో బాధితులంతా ఎమ్మెల్యేకి వివరించారు. దీంతో ఆయన ఒకానొక సందర్భంలో సిబ్బందిపై అసహనం వ్యక్తంచేశారు. సచివాలయాల ఏర్పాటునిష్ప్రయోజనం అవుతుందన్న సంకేతాలు బలంగా కనిపించాయి. సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు వెనుకపడడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. పలు అభివృద్ధి పనుల ముఖ్యమంత్రికి వివరించడానికి ఇంకా ఏమైనా సమస యలు ఉన్నాయా అని అడిగారు. పెన్షన్‌లు అందడం లేదని, పాస్ బుక్‌లు, సైడు డ్రెయిన్‌లు, పక్కాఇళ్లు, సీసీ రోడ్లు తదితర సమస్యలను ఏకరువు పెట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతి, ఎంపీటీసీలు రవీంద్ర, నూకతోటి విజయలక్ష్మి, వడ్లమూడి జయమ్మ, ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఆర్‌ఐనరసయ్య, ఎఈలు మధుబాబు, శ్రీనివాసులు, ఈవోఆర్డీ సుమంత్ వైసీపీ సీనియర్‌నేతలు ఇంటూరి హరిబాబు, ఎన్.చంద్రమౌళి, కుంబాల క్రాంతికుమార్, గురిజాల కిష్టయ్య, అనుమోలు వెంకటేశ్వర్లు, పరిటాలవీరాస్వామి, సంజీవరెడ్డి, కట్టాహనుమంతరావు, గుత్తాగోపి, ఇరపని అంజయ్య, ఇరపని సతీష్, డేగా బుజ్జి, అనుమోలుసుబ్బారావు, వింజం వెంకటేశ్వర్లు, నలదలపూరు మాజీసర్పంచ్ వెంకటేశ్వర్లు, నూకతోటి వీరనారాయణ, ఎల్లయిసీ మాల్యాద్రి, ఒబులుకొండయ్య, అత్తోట చెన్నయ్య, కంచర్ల బాలాజి, పీల్డ్ అసిస్టెంటుకల్లూరిశ్రీనివాసులు, మద్దాళిరామారావు, శాఖవరంసర్పంచ్ ప్రతినిధిమాధవరావు, సచివాలయ సిబ్బంది అవినాష్, అబ్దుల్ బరీ, వీఆర్వో కవితాలక్ష్మి, పీఎస్ సురేష్‌లు ఉన్నారు.

## యోగ్ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన



**వలేటివారిపాలెం ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని పోలినేనిపాలెం నివాసి ప్రస్తుత ఎన్నారై మరియు యోద్ డయాగ్నసిస్ కేంద్ర అధినేత కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కందుకూరు పట్టణంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స ్పందన లభించింది. గుత్తా వెంకటసుబ్బయ్య పోగాకు బోర్డు ఆవరణలో సుశిక్షితులైన వైద్యబృందంచే ఆయన ఈ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరంలో రక్త పరీక్షలు, కంటిపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్, ఊపిరితిత్తులు, తదితర అంశాలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. ప్రజారోగ్య నిమిత్తం ఆధునిక సాంకేతికపరిజ్ఞానం, సుశిక్షితులైన వైద్యబృందంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు టెక్నీషియన్ నందిని తెలిపారు. ఈ శిబిరంను కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, పొన్నలూరు, గుడ్లూరు తదితర మండలాలలకు చెందిన సుమారు 1500మంది ప్రత్యక్షంగా వినియోగించు కున్నారు. వ్యాధినిర్ధారణ పరీక్షల నిమిత్తం రక్తనమూనాలును హైదరాబాద్‌లోని లాబ్‌కు పంపారు. రిపోర్టుల సమాచారం క సంబందిత వ్యక్తుల సెల్ నంబర్లుకు అందించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. క్యాంపు నిర్వహణ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నవయస్సులో ఇంతటి దాతృత్వాన్ని ప్రదర్శిస్తున్న కంచర్ల సుధాకర్ ఉజ్వల భవిష్యత్‌ను పలువురు పెద్దలు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయునికి పురస్కారం ప్రధానం



**కందుకూరు టౌన్,ఆగస్టు29,ప్రభాతవార్త**
ప్రభుత్వ ఉపాధ్యాయుడు గడ్డం ఈశ్వరీ భూషణంకు భాషా దినోత్సవ ఆత్మీయ పురస్కారం లభించింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిడుగు రామూర్తి పంతులుగారి జయంతి సందర్భంగా తెలుగు బాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పురస్కారం అందజేశారు. గడ్డం ఈశ్వరీ భూషణం పలు వచనా, కవితలు, మట్టిపాదం అనే పుస్తకం రాసి అనిత కాలంలోనే జిల్లాలో కవిత్రిగా పేరుతెచ్చుకున్నారు. ఆమె తెలుగు బాషా వికాసానికి చేస్తున్న సేవలు గుర్తించిన కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రశంసా ప త్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచి వెంకాయమ్మ, డిఈవో విజయభాస్కర్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించాలి



**కందుకూరు టౌన్,ఆగస్టు29,ప్రభాతవార్త**
వ్యవసాయ సీజన్‌లో రైతులు పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించేలా అధికారులు ప్రణాళికసిద్ధం చేయాలని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కోరారు. వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయ ఆవరణలోధరలుస్థిరీకరణ అంశం పై రైతులతో సమావేశం నిర్వహించారు . కమిటీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై పలు అంశాలపై చర్చించారు. రైతులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవనం, వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన ప్రణాళికలను రైతులకు వివరించారు. మారె ్కట్ కమిటీ ద్వారానే రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే విధంగా ప్రణాళిక తయారు చేసినట్లు అధికారులు చెప్పారు.

## సమస్యలపై విద్యుత్ సిబ్బంది ఆందోళన



**కందుకూరు టౌన్,ఆగస్టు29,ప్రభాతవార్త**
కందుకూరు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ముందు సమస్యలను పరిష్కారం కోరుతూ ఆ శాఖ సిబ్బంది ఆందోళన నిర్వహించారు. సోమవారం భోజన విరామ సమయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. పని ప్రదేశాలలో మౌళిక వసుతుల కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 33-11కెవి విద్యుత్ ఉపకేంద్రాల్లో అదనంగా నలుగురు ఆపరేటర్లను రాత్రివేళ వాచ్‌మెన్‌లను నియమించాలని కోరారు. ప్రతి కార్యాలయంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 10సంవత్సరాల పైబడిన వారికి ఇంక్రిమెంట్ అందజేయాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్‌కె గౌస్, శివనాగబాబు, డి.రవికుమార్, యు.సుధాకర్, సిహెచ్ నాగేశ్వరరావు, రమణయ్య, చిరంజీవి, లక్ష్మీనారాయణ, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాధమిక జనరల్ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక



**పెద్దారవీడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పెద్దారవీడు మండల పరిషత్ ప్రాధమిక జనరల్ పాఠశాలలో నూతనంగా తల్లిదండ్రుల కమిటీని సోమవారం సౌరిబాబు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో ఏకగ్రీవంగా పాఠశాల చైర్మన్‌గా చెన్నుబోయిన చంద్రశేఖర్, వైస్ చైర్మన్‌గా మాలపాటి అంజలి ఎన్నుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పధకాలు - రావి రామనాధంబాబు




**మార్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైకా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని పర్చూరు వైకాపా ఇన్‌చార్జి రావి రామనాధంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యద్దనపూడి మండలంలోని గన్నవరం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇళ్ల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. దేశంలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైకా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆయాశాఖలకు చెందిన అధికారులు, వైకాపా నాయకులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**బల్లికురవ, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన బల్లికురవలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీగిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించు కొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు అధ్యాపకురాలు సిహెచ్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాష అజంత భాషా అచ్చులతో అంతా ఉందన్నారు. కావునే మన భాషను అజంత భాష అంటారని తెలిపారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని అన్నారు. తెలుగు భాషా ఔన్నత్యానికి గిడుగు రామమూర్తి చేసిన కృషిని కొనియాడారు. ఎన్‌సిసి ప్రో గ్రం అధికాఇర పి.రవీంద్రబాబు మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఇఓను మర్యాదపూర్వకంగా కలిసిన సిఆర్‌పిలు



**మార్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా విద్యాధికారిని ఎపిసిఆర్‌పిడబ్ల్యుఎ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఆర్‌పిలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. డిఇఓను కలిసిన వారిలో బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రమేష్ (అధ్యక్షులు), పి.అనిల్ కుమార్ (జనరల్ సెక్రటరీ), రంగనాధ్ (ట్రెజరర్) సాయికుమార్ (ఉపాధ్యక్షులు), జి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## శ్రీహర్షిణి విద్యాసంస్థలో తెలుగు భాషా దినోత్సవం



**మార్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మార్టూరులోని శ్రీ హర్షిణీ విద్యాసంస్థలో తెలుగు భాషా దినోత్సవం వేడుక సోమవారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా తెలుగు పద్యాలు, మాతృభాషకు ఉన్న గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, హెచ్.ఎం కందిమళ్ల నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించిన మండల విద్యార్థి

**చిన్నగంజాం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని స్థానిక చిన్నగంజాం జిల్లా ఉన్నత పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న మీసాల పవన్‌కుమార్ రాష్ట్ర స్థాయి అండర్-18 అథ్లెటిక్స్ పోటీల నందు హేమర్‌త్రో లో సిల్వర్ మెడల్ సాధించాడు. సోమవారం పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.రత్నకుమారి, ఉపాధ్యాయులు ఎస్.నరసింహారావు, కే.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, ఎం.సుధాకరరావు, పీడీ సీతాదేవి తదితరులు అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**చిన్నగంజాం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
గురు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం మండలంలోని జాతీయ రహదారి 216ఏ హైవేపై అడవీధిపాలెం జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. బాపట్లకు చెందిన స్కూల్ టీచర్ బోని కమలాకర్ బైక్‌పై ఒంగోలు నుండి డ్యూటీ ముగించుకుని బాపట్ల వెళ్తూ ఉండగా గుర్తు



తెలియనివాహనంఢీకొనడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు 108 వాహనంలో ఒంగోలు కిమ్స్‌కు పంపించారు. చిన్నగంజాం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## మాతృభాష తల్లిలాంటిది



**చిన్నగంజాం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలో స్థానిక చిన్నగంజాం జిల్లా ఉన్నత హైస్కూల్ నందు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు డి.రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు ఉపాధ్యాయులు నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు భాషకు అయిన చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినమైన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. తెలుగు భాషను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగును మరువవద్దని, తెలుగు భాష తల్లితో సమానమని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.నరసింహారావు, కే.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, ఎం.సుధాకరరావు, పీడీ సీతాదేవి పాల్గొన్నారు.



**పెద్దగంజాం జిల్లా పరిషత్ పాఠశాలలో :**
తెలుగుభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పెద్దగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వి.ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.దేవదత్తం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం, ఔన్నత్యాన్ని, విశిష్టతను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ పద్మకుమారి, ఎన్.శ్రీరమణ, ఎన్.రమణమూర్తి, బి.శ్రీనివాసరావు, ఏ.సుబ్బారావు, సీఆర్పీ రామకృష్ణారెడ్డి, ఏ.వీరాచారిలు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్ళిన వికలాంగులు



**చిన్నగంజాం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
వికలాంగుల సమస్యల సాధనకై రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ పిలుపుమేరకు సోమవారం జిల్లా కలెక్టరేట కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భారీగా పాల్గొని బాపట్ల జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అంద జేసినట్లు వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సైకం ఏడుకొండలు తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ చంద్ర బోస్ మాదిగ వికలాంగులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిద్ర వెంకటేశ్వర్లు రెడ్డి, పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

## పురుగుమందుల దుకాణాలను అకస్మికంగా తనిఖీలు

### - 11లక్షల రూపాయలు విలువ చేసే ఎరువుల అమ్మకాలు నిలుపుదల



**యర్రగొండపాలెం,ఆగస్టు29,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం మండంలోని ఎరువుల మరియు పురుగుమందు ల దుకాణాలను సోమవారం మార్కాపురం ఏడిఏ సిహెచ్ రమాదేవి మరియు మార్కాపురం ఏవో డి.శ్రీనివాసరెడ్డి అకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ తనిఖీలల్లో ఎరువుల మరియు పురుగు మందు నిల్వలను పరిశీలించామని సరియైన పత్రాలు లేనందున సుమారు 11లక్షల రూపాయలు విలువ చేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశామని వారు తెలిపారు.ఎరువులు,పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని వారికి హెచ్చరించినట్లు తెలిపారు.రైతులకు నాణ్యమైన ఎరువులు మరియు పురుగుమందులు మాత్రమే అమ్మకాలు చేయాలని షాపు యజమానులకు సూచించారు.ప్రతి షాపు నుండి ఎరువుల సమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ప్రయోగశాలకు పంపిచాలని స్థానిక వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లుకు ఆదేశించారు.

## గడప గడపకు సర్పంచ్ కార్యక్రమంతో సమస్యల పరిష్కారం



**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు ఆర్‌కేపల్లి సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆకేపల్లి సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి రామకృష్ణారెడ్డి గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి సర్పంచ్ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంబాల శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, వీఆర్వో శ్రీను, వెల్ఫేర్ ఇంజనీరు అసిస్టెంట్‌లు ఖాదర్‌భాషా, భాస్కర్‌రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## హుండీల ద్వారా భైరవకోన ఆదాయం రూ.5.03 లక్షలు



**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం శ్రీ భైరవేశ్వర స్వామి వారి ఆలయం భైరవకోనకు హుండీల ద్వారా రూ.5,03,458 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డిలు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కందుకూరు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో సోమవారం భైరవకోనలో హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నల్లమడుగుల ఉపసర్పంచ్ ముడుమాల నారాయణరెడ్డి, బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ.1.62 లక్షలు



**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.1,62,151 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిఇపారు. స్వామివారి దర్శనం టిక్కెట్లు అమ్మకం ద్వారా రూ.66,720, స్వామివారి లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,365, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణ కోసం దాతలు ఇచ్చిన విరాళాలు రూ.60,950, ఇతర విరాళాలు రూ.12,116 ఇచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు కనిగిరికి చెందిన నగిరి కంటి పెద్దన్న, చెన్నమ్మ దంపతులు రూ.30వేలు, విరాళం అందజేసినట్లు చెప్పారు. అలాగే భగవాన్ నారాయణ, ధనలక్ష్మీ దంపతులు రూ.29వేలు విలువ చేసే 456 గ్రాముల వెండి పళ్లెంనుస్వామివారికి కానుకగా అందజేసినట్లు వారు చెప్పారు.

## ఘనంగా హాకీ టోర్నమెంట్



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని మైనంపాడు హైస్కూల్‌లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈటోర్నమెంట్‌కు పది కేంద్రాల నుండి పది టీమ్‌లు పాల్గొన్నాయి. పురుషుల టీమ్ నుండిప్రథమ స్థానం ధ్యాన్‌చంద్ హాకీ జట్టు, ద్వితీయ స్థానం మైనంపాడు హైస్కూల్ విద్యార్థుల టీమ్, మహిళా విభాగం నుండి ఆంధ్రా గ్రానైట్స్ హాకీ క్లబ్ ప్రథమ స్థానాన్ని, ద్వితీయ స్థానాన్ని మైనంపాడు హైస్కూల్ విద్యార్థులు సాధించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ పీడీ కే.వనజా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ డి.విజయభాస్కర్, విద్యాకమిటీ చైర్మన్ ఏ.బ్రహ్మయ్య, మైనంపాడు గ్రామ నాయకులు గొడుగు మస్తాన్, జి.సుబ్బారావు, గొడుగు కాలేషా, మారుతి, సునీల్, ఒంగోలు అసోసియేషన్ అధ్యక్షులు కే.భాస్కరరావు, హాకీ ప్రకాశం అసోసియేషన్ సభ్యులు టి.రవి, వై.మాధవరావు, సీహెచ్ మణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు పాఠశాల ఇంచార్జి హెచ్ఎం ఇందిరా అధ్యక్షత వహించారు. పీఈటీ రవికుమార్, పీడీ కే.వనజాఈ పోటీలను పర్యవేక్షించారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ, ఫ్యాన్ బహుకరణ



**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని అయ్యలూరివారిపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి దాత టీవీ, ఫ్యాన్‌ను బహుకరించారు. అయ్యలూరివారిపల్లి గ్రామానికి చెందిన హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న పెత్తురి శివరామకృష్ణ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సోమవారం టీవీ, ఫ్యాన్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డి, దాత శివరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్, వైసీపీ నాయకుడు ముత్యాల నారాయణరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త కల్పన, నాల్గో వార్డు సభ్యులు గానుగపెంట మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ భారతీ నారాయణరెడ్డికి గ్రామస్తుల అభినందన



**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ఉత్తమ సర్పంచ్ భారతీ నారాయణరెడ్డికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. మండలంలోని అయ్యలూరివారిపల్లి పంచాయతీని ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆగస్టు 15వ తేదీన సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డికి కలెక్టర్ అవార్డును అందజేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రస్తుత పరిస్థితులను తెలుసుకుని ఏవైనా సమస్యలుంటే పరిష్కరించే ఉద్దేశంతో సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డి సోమవారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే దానిపై సమీక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సర్పంచ్ భారతీ నారాయణరెడ్డిని, పంచాయతీ కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్‌ను, అలాగే వార్డు సభ్యులను, గ్రామవాలంటీర్‌లను, గ్రీన్ అంబాసిడర్‌లను గ్రామస్తులు సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త కల్పన, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## వరికూటి ఆధ్వర్యంలో ఘనంగా పవనోత్సవ వేడుకలు



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మెగా పవనోత్సవాలలో భాగంగా ఐదో రోజు దర్శి గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషెంట్లకు, నర్సింగ్ స్టాఫ్‌కు ఫ్రూట్ అండ్ బ్రెడ్లను ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు జనసేన పార్టీ లీగల్ సెల కార్యదర్శి వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో జనసైనికుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మీడియా వారితో మాట్లాడిన నాగరాజు పవన్ కళ్యాణ పుట్టిన రోజును తొమ్మిది రోజులు దర్శి నియోజకవర్గంలో చేయడం చాలా సంతోషంగా ఉందని, ఐదో రోజులో భాగంగా ఈ పేషెంట్లకు పవన్ కళ్యాణ పేరు మీద బ్రెడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డీఈఓ బద్దుల లక్ష్మయ్య, గడ్డిపాటి వేణుగోపాల్, పాలడుగు నాగేశ్వరరావు, షేక్ భాష, షేక్ ఇర్షాద్, యర్రంశెట్టి చిరంజీవి, ఓబులాపురం కొండనూగులమల్లి నాయుడు, వేళ్ళకోటి వరికూటి అనిల్, బండారు సుబ్బారావు, పుప్పాల నరేంద్ర, మారెడ్డి పవన్, నీలిశెట్టి సమ్మయ్య, బ్రహ్మయ్య, జనసైనికులు పాల్గొన్నారు.

## ఐదో వార్డులో సైడుడ్రైనేజీ పనులు చేపట్టిన బాబురావు



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఐదో వార్డు పరిధిలో గల అద్దంకి రోడ్డు, గడియారస్తంభం సెంటర్ దగ్గర సైడు కాలువ పూడికతీత పనులను దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సహకారంతో, నగర కమీషనర్ మంజునాథ్ గౌడ్ పర్యవేక్షణలో ఐదో వార్డు కౌన్సిలర్ తుళ్లూరు బాబురావు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మా వార్డు పరిధిలోని అన్ని పనులను చేపడుతున్నామని, ఎలాంటి సమస్యలు ఉన్న తమరిని సంప్రదించాలని ఆయన కోరారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మా వార్డు పరిధిలో ఎన్నో చేశామని, ఇంకా భవిష్యత్తులో మరిన్ని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సందు రామయ్య మృతికి నివాళ్లులర్పించిన మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
సందువారిపాలెంలో సందు రామయ్య(70) అనారోగ్యంతో మరణించడం జరగక ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన టీడీపీ నాయకులు దర్శి చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు యాదగిరి వాసు, సంఘ తిరుపతిరావు, తలారి కోటయ్య, ఇత్తడి దినకర, తాండవ రంగయ్య, సందు శ్రీనులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల అవగాహన కార్యక్రమంను చేపట్టిన టీడిపి



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్‌తో సర్పంచ్‌ల అవగాహన సదస్సు గురించి చర్చించిన ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వరు టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌ల అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, పంచాయతీ రాజ్ చాంబర్ మెంబర్స్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. ముందుతు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

## విగ్రహ ఏర్పాటుకు విధించిన ఆంక్షలను తొలగించాలంటూ వినతి



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
దర్శి నియోజకవర్గ ఇంచార్జి మాడపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దర్శి తహశీల్దార్‌కు వినాయక చవితిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఆంక్షలు తొలగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్రంలో భక్తులు చందాలు వేసుకొని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో చేసిన విగ్రహాలకు పర్మిషన్ కావాలని అనడంహిందువులు, భక్తులుమనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయి. తక్షణమేఆంక్షలు తొలగించాలని ఈరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, యువ నాయకులు అనిల్, దర్శి టౌన్ యువ మోర్చా ప్రెసిడెంట్ వంకదారి కుమార్, కిసాన్ ట్రెజరర్ అచ్యుత శరత్, తూము వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
నూతనంగా ప్రారంభించిన దర్శి గవర్నమెంట డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవి హనుమంతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం గురించి, భాష సంస్కర్త హేతువాది తెలుగు భాషా ఉద్యమకారుడు, సరళ భాష సంస్కర్త అయిన గిడుగు రామమూర్తి పంతులు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మారెళ్ళ విద్యాకమిటీ చైర్మన్‌గా నల్లబోతు రామాంజనేయులు



**ముండ్లమూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ జిల్లాపరిషత్ హైస్కూల్ తల్లిదండ్రుల కమిటీ ఉత్కంఠ భరితంగా జరిగింది. ఇంతక ముందు రెండు దఫాలు కోరం లేక ఆగిపోయిన విద్యా కమిటీ ఎట్టకేలకు సోమవారం ముగిసింది. ఒక దశలో ఒక వర్గం వారు ఎన్నిక ఆపాలని విశ్వప్రయత్నాలు చేశారు. చివరికి నల్లబోతు రామాంజనేయులును ఏకగ్రీవంగా విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నిక అయ్యారు. ఎన్నికల అధికారిగా పురుషోత్తం వ్యవహారించారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులచే గ్రామపటం ప్రదర్శన



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని మైనంపాడులో సోమవారం బాపట్ల ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల విద్యార్థులచే మైనంపాడు గ్రామపటాన్ని ప్రదర్శించారు. మైనంపాడు రైతు భరోసాకేంద్రంలో వీరు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు చిరంజీవి, సాయిరాం, గ్రామాభివృద్ధి నాయకులు గొడుగు మస్తాన్, వీఆర్వో అనిల్‌కుమార్, రైతులు, వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకు స్థాపన చేసిన కృష్ణచైతన్య



**అద్దంకి రూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అదనపు తరగతి గదులన నిర్మాణనాకి సోమవారం రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బాచినకృష్ణచైతన్యతో పాటు మండల నాయకులు అటాల పెద్ద వెంకటరెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి , జడ్పీటీస అడవిశ్రీనివాసరావు, ఇప్పల అప్పిరెడ్డి, నాగిరెడ్డి, ముసలారెడ్డి, ,బండి కోటిరెడ్డి, స్జజల పిచ్చిరెడ్డి,పిల్లి రామిరెడ్డి, తేలప్రోలు వెంకట్రావు,మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురు బ్రహ్మం, సర్పంచ్ అంగటి కోటేశ్వరమ్మ, పేరం కోటేశ్వరరావు, మాబుసుభాని, గుంజి లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ సుభాని (బోడా), తమ్మిశెట్టి సుబ్బయ్య, వెల్లలచెరువు వ్యవసాయసహకారా పరపతి సఘం అధ్యక్షులు చింతా శ్రీధర్,అడవిపాలెం సుబ్బారెడ్డి, ఒసామా,పరిటాలవారిపాలెం సర్పంచ్ కొండలు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య శంకుసస్థాపన చేశారు.

## ప్రమాద వశాత్తు అద్దంకి బ్రాంచి కెనాల్‌లో పడి ముండ్లమూరు ఆరోగ్య పర్యవేక్షకుడు సురేష్‌రెడ్డి మృతి



**అద్దంకిరూరల్ ,ఆగస్టు 29, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండల వైద్యసహాయ పర్యవేక్షకుడుగా విధులు నిర్వహిస్తున్న మేరుగ సురేష్‌రెడ్డి (43) ప్రమాద వశాత్తు సాగర్ కాలువ ప్రాహంలో పడి మృత్యువాత పడిన ఘటన సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం సమీపంలో జరిగింది. సురేష్‌రెడ్డి ఆదివారం తన మోటార్ బైకు పై దర్శి వెళ్లిఆయన తమ్ముడు కొండారెడ్డితో రాత్రి పొద్దు పోయే వరకు మాట్లాడి తిరిగి ఇంటికి అద్దంకి- నార్కెట్‌పల్లి రహదారిపై వస్తుండగా మక్కెనవారిపాలెం సమీపంలోకి వచ్చేసరికి నిద్ర రావడంతో అద్దంకి బ్రాంచి కెనాల్ వంతెనపై విశ్రాంతి తీసుకునేందు బండిని నిలిపి దిగుతుండగానే వంతెనపై మోపిన కాలు జారి సురేష్‌రెడ్డి అద్దంకి బ్రాంచి కెనాల్ నీటి ప్రాహంలో పడిపోయాడు. నీటిలో పడిపోయి కొట్టుకుపోతున్న బాదితుడు రక్షించండి, రక్షించండి అంటూ కేకలు పెట్టడంతో సమీపంలో ఉన్నవారు పరిగెత్తుకుంటూ వెళ్ళేసరికే బాదితుడు నీటి ప్రాహంలో కొట్టుకుపోయాడు. మక్కెనవారిపాలెం వద్ద గల్లంతైన సురేష్‌రెడ్డి సోమవారం ఉదయానికి బల్లికురవ మండలం సూరేపల్లి వద్ద కాలువపై గల మినీ హైడల్ ఫవర్‌ప్లాంటు వద్ద శవమైతేలాడు. మృతుడి భార్య తిరుతమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న సంతమాగులూరు ఎసై నాగశివారెడ్డి కాలువలో తేలియాడిన మృతదేహన్ని వెలికి తీయించి శవంచనామా జరిపించి పోస్టుమార్టం అనంతరం కుటుంభ సభ్యులకు అప్పగించారు. మృతుని స్వగ్రామం ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అనుమలవీడు గ్రామం కాగా గతంలో సంతమాగులూరులో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తూ పల్నాడుజిల్లా పెట్లూరివారిపాలెంలో నివాసం ఉంటున్నాడు.బదిలీపై ముండ్లమూరు వెళ్లినా ముండ్లమూరు నుండి రోజూ మోటార్ బైకుపై వెళ్లి తిరిగి ఇంటికి చేరేవాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మద్దిపాడు మండలం బసవన్నపాలెం, నందిపాడు గ్రామాల్లో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబుకు పలువురు గ్రామస్తులు,మహిళలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు ఈ సందర్భంగా హారతులు ఇచ్చి పూలతో స్వాగతం పలికారు. బసవన్నపాలెం గ్రామంలో 200గృహాలను, నందిపాడు గ్రామంలో 350 గృహాలను ఎమ్మెల్యే సుధాకర్‌బాబు ఇంటింటా సందర్శించి గత మూడు సంవత్సరాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో లబ్దిదారులకు అందిన సంక్షేమ పథకాల పత్రాలను ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అందజేశారు. రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం పట్ల ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు తిరిగి వైసీపీని గెలిపించి మరలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల వైసీపీ కన్వీనర్ మండవ అప్పారావు, ఎంపీపీ వి.అరుణకోటిరెడ్డి, జడ్పీటీసీ తేళ్ళ భాగ్యలక్ష్మీ, డైరక్టర్ విజయకుమార్, సర్పంచ్‌లు ఆర్.అరుణ, ఎం.అరుణ, ఎంపీటీసీ ఆర్.ప్రమీల, వైసీపీ నాయకులు ఎస్.రమణమ్మ, పుల్లారావు, వి.కోటిరెడ్డి, బి.రవి, పి.అప్పారావు, ఎన్.రాంబాబు, సీహెచ్ శ్రీరామమూర్తి, ఎం.ప్రసాద్, లక్ష్మణరావు, సంజీవరావు, అయ్యన్న, సురేష్, మద్దినేని శ్రీకాంత్, నాగేశ్వరరావు, కామేశ్వరరావు, కే.అంజయ్య, పి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ



**అద్దంకిరూరల్ ,ఆగస్టు 29, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మరియు రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండల వారు సంయుక్తంగా వెలజాన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఐదుగురు మహిలలకు కుట్టు మిషన్లు, ఐదుగురు బాలికా విద్యార్థినిలకు సైకిళ్ల సోమవారం పంపిణీ చేశారు.

## ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద గల ట్రిపుల్ ఐటీ కళాశాలలో దానచంద్ జయంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ కళాశాల డైరక్టర్ జయరామిరెడ్డి ఈ సందర్భంగా మేజర్ దాన చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. విద్యార్థులకు ఆయన చేసిన పోరాటాలు, వాటి విలువపై తెలియజేశారు. విద్యార్థుల్లో శరీరం బలంగా కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఓఎస్‌డీ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## మదర్‌థెరిస్సా స్ఫూర్తి సేవా పురస్కారం



**ఒంగోలు - ప్రభాతవార్త**
మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా గత 14 సంవత్సరాలు 2000 మందికి పురస్కారాలు అందజేసిన లిటిల్‌చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రటరీ బుచ్చేశ్వరరావు మదర్‌థెరిస్సా స్ఫూర్తి సేవ పురస్కారం అందుకున్నారు. ఒంగోలులో జరిగిన వేడుకలు ఏఎస్పి అశోక్‌బాబు స్పెషల్ కలెక్టర్ గ్లోరియా జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ ఏడి అర్చన మెప్మ పిడి రవికుమార్ తదితరుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## గిరిజన సంక్షేమ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

గిద్దలూరు టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త



గిద్దలూరు పట్టణం పి.ఆర్ కాలనీలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషోపాధ్యాయులు చెన్నుపల్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహ సంక్షేమాధికారి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.ఆదిరెడ్డి, రిటైర్డు హెచ్.ఎం శివప్రసాద్, తెలుగు భాషోపాధ్యాయులు చెన్నుపల్లె శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికార భాషను ప్రజల భాషగా మార్చడానికి మార్చడానికి గిడుగు చేసిన కృషిని వారు వివరించారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. మాతృభాషను తెలుగును మరువద్దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, సిహెచ్ ప్రేమ్‌సాగర్, ఎం.చంద్రా నాయక్, కిరణ్‌కుమార్, ఎస్.ఫాతిమాబేగం, నాగరాజు నాయక్, సుబ్బ రాయుడు, ఎం.జయరాం, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయితీ కార్యాలయంలో బైఠాయించిన కృష్ణనగర్‌వాసులు

గిద్దలూరు టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త



గిద్దలూరు నగర పంచాయితీ పరిధి 16వ వార్డు కృష్ణ నగర్ లో డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ కార్యాలయం ఎదుట బైఠాయించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గత మూడేళ్ళుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు మారుతున్నారే తప్ప తమ సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు ఉన్న వార్డుకు నిధులు వెచ్చించకుండా ఇతర వార్డులకు వెచ్చిస్తున్నారన్నారు. నగర పంచాయితీ చైర్మెన్ పాముల వెంకట సుబ్బయ్య, కమీషనర్ వై.రామకృష్ణయ్య దృష్టికి మహిళలు సమస్యలను తీసుకెళ్ళారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యపై చర్చించి నెలరోజుల లోపల సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పౌరసంక్షేమ సంఘ నాయకులు టి.ఆవులయ్య, బి.నరసింహులు, నాగమణి, కృష్ణయ్య, విమల పాల్గొన్నారు.

## గౌతమ్ డిగ్రీ కళాశాలకు నూతన ఎన్‌సీసీ యూనిట్ మంజూరు

కంభం, ఆగస్టు 29, ప్రభాతవార్త




కంభం గౌతమ్ డిగ్రీ కళాశాలకు నూతనంగా ఎన్‌సీసీ యూనిట్‌ను ఏర్పాటు చేయడమైందని కళాశాల చైర్మన్ రాంభూపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభోత్సవానికి 34 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ లెఫ్టినెంట్ కల్నల్ అజయ్ కౌంటింహో హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని నేటి పోటీ ప్రపంచానికి వారి భావితరాలలో రిజర్వేషన్ సదుపాయం ఎన్‌సీసీ బీ, సీ సర్టిఫికేట్లను వర్తిస్తాయని ఆయన తెలిపారు. అలాగే ఎన్‌సీసీ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో ఉత్సాహంగా ఉంటారని ఆర్మీ నేవి ఎయిర్‌ఫోర్స్‌లకు ఎన్‌సీసీ చేయడం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 34 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ అజయ్ కౌంటింహో, కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రమణారెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థినులకు ఎన్‌ఆర్ఐ ఆర్థిక సాయం

నాగులుప్పలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త



చీర్వానుప్పలపాడు ప్రాథమిక పాఠశాలలో ఎన్‌ఆర్ఐ మద్దిరాలపాడు గ్రామస్తుడు పాలడుగు రాజీవ్, మౌనిక దంపతులు పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినులు తల్లిని కోల్పోయిన సీత శ్రావణి, రామతులసి వారిద్దరికి ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.25వేలు చొప్పున చెక్కు రూపంలో అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశాలాక్ష్మి, అధ్యాపకులు జి.సురేష్, పాఠశాల విద్యాకమిటీ వైస్ చైర్మన్ పావని, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులుచుండూరి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు కట్టా శ్రీరాములు, ఇసాక్,అంజమ్మ,మరియమ్మ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లులకు చీరలు, పాఠశాల స్వీపర్లకు ఆర్థిక సహాయం అం దించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## యడవల్లి పాఠశాలలో మాతృభాషకు పట్టం

కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త



కనిగిరి మండలం యడవల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుని షేక్ బషీరున్నిషాబేగం ఆధ్వర్యంలో సోమవారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే భువన విజయం నాటిక ప్రదర్శన జరిగింది. విద్యార్థులు తెలుగు భాష గొప్పదనాన్ని తెలియజేసే వేషధారణలతో పాటు ప్రజలను, సమాజాన్ని ఆనాటి సాంప్రదాయాలను ఉట్టిపడేలా నాటిక ప్రదర్శించడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చిన్నారులను భువన విజయం నాటికకు ప్రేరణ కల్పించిన ప్రధానోపాధ్యాయులు ఐ.వెంకటస్వామి, ఉపాధ్యాయులు ఎం.నాయబ్ రసూల్, ఆదినారాయణ, సుబ్బారావు, కొండారెడ్డి, నారాయణరెడ్డిలను పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రశంసించారు.

# క్రీడాకారులకు జగనన్న ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుంది

- గంగసాని, యాదాల

పామూరు టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త



రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవ్యాంధ్ర రాజధానికి ముఖ్యమంత్రిగా అయినప్పటి నుండి పాఠశాల విద్యతో పాటు వారిలోనే నైపుణ్యాలను పెంపొందించేందుకు పేదల పట్ల ఆసక్తి ఉన్న వారికి రాష్ట్రబడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయిస్తూ ప్రతి విద్యార్థి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయి క్రీడాకారులు కొనసాగాలన్న ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల వైసీపీ యువజన నాయకులు, ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్‌లు ఉద్బోదించారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఒగూరి తులసి ఏడుకొండలు ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు, క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి అందించిన బహుమతుల కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసంతో పాటు దేహధారుడ్యానికి అవసరమైన క్రీడల పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేకంగా కొంత నిధిని ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. గత టీడీపీ హయాంలో విద్యార్థి లోకాన్ని మైమరిచి పేద విద్యార్థుల పాఠశాలలను అదోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులు ఇంగ్లీషులో విద్యనభ్యసించాలన్న ధ్యేయంతో రాష్ట్రం మొత్తం ఇంగ్లీషు విద్యను విధిగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. విద్య, వైద్యాన్ని ప్రతి పేదవానికి చేరువ చేసే దిశగా జగనన్న ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రతి పేదవాడు ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలన్న దృడసంకల్పంతో వైసీపీ పనిచేస్తుందన్నారు. విద్యార్థులకు అందిస్తున్న యూనిఫాం, పుస్తకాలతో పాటు వివిధ రకాల విద్యాపరికరాలను దేశంలో ఏ ప్రభుత్వం అందించలేని విధంగా ఒక్క ఏపీలో అమలు చేయడం విద్యార్థుల తల్లిదండ్రులు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు బహుమతులు , క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఒగూరి తులసిఏడుకొండలు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, సత్యంరెడ్డి, ఎంఈఓ రవీంద్రనాథ్, స్కూల్ కమిటీ మెంబర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు చేసిన వైస్ ఎంపీపీ

జరుగుమల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



జరుగుమల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బెనర్జీ ఇసుక ట్రాక్టర్లకు బిల్లులు కొట్టకుండా గత ఆరు మాసాల నుంచి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని జరుగుమల్లి మండల వైస్ ఎంపీపీ పులి బిక్షాలు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. జగనన్న కాలనీ కోసం ఇళ్లకు ఇసుక తరలించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతితో ఇసుక తరలిస్తున్నామని, దానికి కావాల్సిన బిల్లులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కొట్టడం లేదని, సరైన సమాధానం ఇవ్వడం లేదని, ఎవరికైనా చెప్పుకోండి అంటూ సమాధానం ఇస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన తహశీల్దార్ నయిం అహ్మద్ ఈ విషయాన్ని ఎంపీడీఓకు తెలియపరచగా ఈ విషయంపై ఎంపీడీఓ పి.రామకృష్ణను వివరణ కోరగా జరుగుమల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పై ఇసుక బిల్లులు కొట్టేటప్పుడు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందని, త్వరలో అతనిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి - సెక్టార్ సూపర్‌వైజర్ రమా

జరుగుమల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యర్తలు సమయపాలన పాటించాలని సెక్టార్ సూజర్ వైజర్ జి.రమా పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రమైన జరుగుమల్లి ఎంపీపీ స్కూల్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెక్టారు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు విధులు నిర్వహించేటప్పుడు యూనిఫామ్ తప్పక ధరించాలన్నారు. పౌష్టికాహారం అందిస్తున్న తీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీఎంసీ ఛానల్ ఐదో వార్షికోత్సవంలో పాల్గొన్న దేవకి

కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త



శ్రీశైలం వాసవి విహార్ నందు ఆదివారం బ్రహ్మ రుషి పితామహ పత్రీజికి సంబంధించిన పీఎంసీ ఛానల్ 5వ వార్షికోత్సవం వాసవి సత్ర సముదాయాల గౌరవ అధ్యక్షులు శిద్దా నాగ్వేరరావు దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మరుషి పితామహాప్రతీజీ ధర్మపత్ని స్వర్ణమాల, పీఎంసీ ఛానల్ చైర్మన్‌తో కలిసి ముఖ్య అతిధిగా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రహ్మరుషి ప్రతీజీ శిష్యులు విశ్వవ్యాప్తంగా ఉన్నారని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికి ధ్యానం రూపంలో మనందరిలో లీనమై ఉన్నారని ఆయన అన్నారు. శ్వాస మీద ధ్యాస ఉన్నంతవరకు ఆయన ఉంటారని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన కోరికలు నెరవేరే విధంగా జ్ఞాన సభలు నిర్వహించాలని కోరారు. అనంతరం దేవకి వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుమారు 500 మంది పత్రీజీ శిష్యులు పాల్గొన్నారు.

## దశల వారీగా నీటి సమస్య పరిష్కరిస్తాం:చైర్మన్

కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త



కనిగిరి మున్సిపల్ పరిధి లో అన్ని వార్డుల్లో దశల వారీగా నీటి సమస్య పరిష్కరిస్తామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ అన్నారు. సోమవారం పులి వెంకటరెడ్డి పార్కుఎదురు వడ్డెపాలెంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కమీషనర్ నారాయణరావు పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల గఫూర్ మాట్లాడుతూ వడ్డేపాలెం ప్రజలు వార్డులో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు విన్నవించుకోగా ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు పట్టణంలోని వడ్డెపాలెంలో నీటి పైపు లైన్ పనులను సోమవారం చైర్మన్ అబ్దుల్ గఫూర్ ప్రారంభించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇంఛార్జి చెన్నకేశవులు, కౌన్సిలర్ దేవరాజు, సచివాలయం శానిటరీ సెక్రటరీ రమణారెడ్డి, వైసీపీ నాయకులు బొట్టు శ్రీను, వీరయ్య నాయుడు, ఏడుకొండలు, రసూల్, అరుణోధర్, సచివాలయం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాకేసుని పునర్విచారించండి - నాగార్జురెడ్డి

చీరాల, ఆగస్టు 29, ప్రభాతవార్త



తనపై పలు పర్యాయాలు హత్యాత్నంకు ప్రయత్నించిన వారాపై ఉన్న కేసుని పునర్విచారణకు ఆదేశించాలని కోరుతూ చీరాల నియోజకవర్గం వేటపాలెంకు చెందిన నాయుడు నాగార్జురెడ్డి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ అర్జీని అందించారు. ఈ సందర్భంగా అప్పటి కేసు పూరా పరాలను కేసు వివరాలను అందింఆచరు. అలానే నా కుటుంబానికి రక్షణ కల్పించాలని కూడా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. తన ఫిర్యాదును బుట్టదాఖలు పరచిన అందరి అధికారులపై చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వ యంత్రాంగం సామాన్యులకు విశ్వాసం కలిగించేలా కృషి చేయాలని కలెక్టర్‌కు నాగార్జురెడ్డి విన్నవించారు.

## బహుజనుల ఓట్లతో గెలచి వారిపై దాడులా...?

చీరాల,ఆగస్టు 29, ప్రభాతవార్త



బహుజనుల ఓట్లతో గెలిచి తిరిగి వారిపైనే దాడుల చేస్తారాఅని దళిత బహుజన పార్టీ నాయకులు గురువారం చీరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనను చేపట్టారు. మైనార్టీలపై రోజురోజుకు దాడులు పెరుగు తున్నాయనీ, మొన్న రాజస్థాన్‌లో, నిన్న దళిత మహిళకు నిప్పుపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇదే విధానాలు కొనసాగితే దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని షేక్ జిలానీ తెలిపారు. ఇటువంటి నీతిబాహ్యమైన చర్యలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో షేక్ నజీర్, షేక్ అబ్దుల్ ఖాదర్; షేక్ రజాక్, సుధీర్, ఫ్రాంక్లీన్, షేక్ హసీనా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణనాధుల ఉచిత పంపిణీ

చీరాల, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఈనెల 31 వినాయక చవితి పండుగ సందర్భంగా చీరాల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి మట్టి వినాయకచవితి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లుగా క్లబ్ ప్రతినిధులు తెలిపారు. వీటితో పాటుగా వినాయక వ్రత సంకల్ప పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లుగా రోటరీక్లబ్ ప్రతినిధులు డా. ఐ బాబూరావు, సి.హెచ్ బాల వెంకటేశ్వరరావు, పోలు దాసు రామకృష్ణలు తెలిపారు పండుగ రోజు ఉదయం 6 గంటల నుండి ఈ వినాయకుని ప్రతిమలను ఉచితంగా పాత ఫేవరెట్ హోటల్‌లోని ఓ నూనె విక్రయించే దుకాణంలో పంపిణీ చేస్తామని వివరించారు.

## అబ్దుల్ బషీర్ ద్వితీయ వర్ధంతి వేడుక

కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో అసోసియేషన్ మాజీ నేత స్వర్గీయ కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ ద్వితీయ వర్ధంతిని కుటుంబ సభ్యులు, ఎన్జీవో సంఘ నాయకులు, అభిమానులు కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఎన్జీవో సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ షేక్ అబ్దుల బషీర్ చిత్రపటానికి కనిగిరి ఆర్డీఓ సందీప్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల గఫూర్ అభిమానులు పూల మాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి ఆర్డీఓ సందీప్‌కుమార్ మాట్లాడుతూ జనం కోసం జీవించిన మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ స్వర్గీయ కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ మన మధ్య లేక పోవడం చాలా బాధాకరమని అబ్దుల్ బషీర్ ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించే వారన్నారు. ఎన్జీవో అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడారు. కనిగిరి వృద్దులాశ్రమంలో, కొత్తూరు వద్ద బదిరుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ప్రభుత్వ వైద్యశాలలో పేదవారికి దుస్తులు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎన్జీవో సంఘ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రమణారావు, ఎంపీపీ ప్రకాశం, మున్సిపల వైస్ చైర్మన్ మానిక్యరావు, ఎంపీడీఓ మల్లిఖార్జునరావు, ఎన్జీవో అధ్యక్షులు రమణారెడ్డి, నరసింహారావు, రషీద్, కరిముల్లా, శ్రీహరిబాబు, కుటుంబ సభ్యులు జలీల్, హబీబ్, పురీవుద్దీన్, జి.ఖాజా హుస్సేన్, డాక్టర్ సునీత, డాక్టర్ నాయబ్ రసూల్, మదర్ సేవా సమితి అధ్యక్షులు షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి అరుణోదర్, మదర్ సేవాసమితి సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గోచిపాతల రవి, కాశీం, నాయబ్‌రసూల తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంఈఓకు అభినందన

పామూరు టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త

పామూరు మండల నూతన విద్యాశాఖాధికారిగా గవర్నమెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా సోమవారం నాడు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, యువనేత, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్‌లు ఆయనను సన్మానించారు.



అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమీక్షా సమావేశం ర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని విద్యా వ్యవస్థను సక్రమమార్గంలో పెట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనభ్యసించేలా ఎంఈఓ కృషి చేయాలని కోరారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా మండలంలోని అనేక పాఠశాలలు రూపురేఖలు మార్చుకుని ఆహ్లాదకరంగా తయారయ్యాయని, ఉపాధ్యాయులు పని వేళలో విధిగా హాజరయ్యేలా ఎంఈఓ చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించవద్దని అన్నారు. కార్యక్రమంలో మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఒగూరి తులసిఏడుకొండలు, వైసీపీ సీనియర్ నాయకులు సత్యంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుపతి తిరుమల శ్రీవారి సన్నిధిలో దారపనేని, బైరెడ్డి

పామూరు టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త



శుభకృత నామ సంవత్సర వర్ష రుతువు దక్షిణ యానం భాద్రపద మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మట్లె రాహుల్ యాదవ్, జాజం హరికృష్ణ స్వామి వారిని సోమవారం దరి ్శంచుకున్నారు. ఆలయ నిర్వాహకులు దారపనేని చంద్రశేఖర్ మిత్ర బృందానికి బ్రేక్ దర్శనం చేసుకునే వెసులుబాటు కల్పించి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామివారి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులకు దారపనేని ధన్యవాదాలు తెలిపారు.

## వినాయకచవితికి ఆంక్షలు విధించవద్దు

- స్పందనలో బీజేపీ నాయకుల వినతిపత్రం

టంగుటూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఈనెల 31న వినాయకచవితి పర్వదినం సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఆంక్షలు విధించకుండా భక్తిపరంగా చేసుకునే విదంగా ప్రభుత్వం నిబంధనలు సడలించాలని బీజేపీ దళిత మోర్చ ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కే.చిరంజీవికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు దళిత మోర్చ జల్లా అధ్యక్షులు కొండపి నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు మిడసల బాలకోటయ్య, టంగుటూరు మండల బీజేపీ అధ్యక్షులు కొందూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్సీమోర్చా కార్యదర్శి ఏ.శాంతిభూషణ్, దళిత మోర్చా నాయకులు దాసరి రాజేష్, మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్ద విద్యార్థులకు కొండంత బలం

కంభం, ఆగస్టు 29, ప్రభాతవార్త



జగనన్న గోరుముద్ద కొండంత బలానిస్తూ పాఠశాల విద్యార్థులకు ఆసరాగా నిలిచిందని ఎంపీటీసీ ఆనంద్ ప్రదీప్ వ్యాఖ్యానించారు. సోమవారం మండలంలోని కంభం ఏఏ ప్రాథమిక పాఠశాలను సందర్శించి జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాలను విద్యార్థులో సహ భక్తి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నైపుణ్యాలను పెంపొందించేందుకు వినూత్న ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరికి సన్మానం

కంభం, ఆగస్టు 29, ప్రభాతవార్త

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా కంభం పట్టణానికి చెందిన ఎస్‌వీకేపీ పాలిటెక్నిక్ కాలేజీ చైర్మన్ అండ్ కరస్పాండెంట్ రావూరి కాశిరంగ జనార్ధన్‌నిగిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఏపీ ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వాసవి సత్ర సముదాయం చైర్మన్ దేవకి వెంకటేశ్వరుల్లచే మార్కాపురం విహారి గ్రౌండ్ నందు అందరి సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా రావూరి కాశిరంగ జనార్ధన్,జిల్లా సెక్రటరీగా జలదంకి కృష్ణారావు,కోశాదికారిగా కొత్తూరి శ్రీరంగ నాయకులులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, అర్ధవీడు, కొమరోలు, మండల అధ్యక్షులు, కంభం వాసవి విద్యా సంస్థల అధినేత గోళ్ళ సుబ్బ రత్నం(బాబు), కంభం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరి రమేష్, బాదం మనోహర్, సుబ్బరాయుడు, కొమరోలు పోలేరపల్లి ప్రసాద్, గిద్దలూరు పెండ్యాల కిరణ్, జనార్ధన్, కోటా నరసింహులు, వీరభద్రం, సభ్యులు పాల్గొన్నారు.



